# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 325 | వరంగల్ | మంగళవారం, 06 అక్టోబర్ 2026 | పేజీలు : 02


## గడ్డం వెంకటస్వామి జయంతి ఉత్సవాలు



**పాలకుర్తి వాణి, హైదరాబాద్** : తెలంగాణ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన స్వర్గీయ శ్రీ గడ్డం వెంకటస్వామి (కాకా) 97వ జయంతి ఉత్సవాల్లో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి హాజరైన ఝాన్సీ రాజేందర్ రెడ్డి , గడ్డం వెంకటస్వామి (కాకా) సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆడబిడ్డల కళ్ళలలో ఆనందం

- నిరుపేదల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం లక్ష్యం
- కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి** : ఆడబిడ్డల కళ్ళలలో ఆనందం నింపడం కోసమే సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా అర్హులైన అందరికీ ఆర్థిక సాయం అందజేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గంలోని, పాలకుర్తి, తొర్రూరు మండలం, పెద్దవంగర మండలం, రాయపర్తి మండలాలకు చెందిన 186 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ లావుడియా మంజుల,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి రాఘవ రావు, చెన్నూరు సర్పంచ్ కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, పెనుగొండ రమేష్, ఎండి.మదర్, పులి గణేష్ గౌడ్, కమ్మగాని నాగయ్య గౌడ్, ఏలూరు యాకన్న, గాదపాక భాస్కర్ పాల్గొన్నారు.











# వండర్ ఫుల్ ఆఫీసర్.. మాచన రఘునందన్

## సివిల్ సప్లై డిటి పై ప్రశంసల జల్లు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి** : సార్..మీరు మంచి పని చేస్తున్నారు... మీరు సూపర్...అంటూ..పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ పై జనగామ జిల్లా పాలకుర్తి మండలం వావిలాల గ్రామ రైతులు ప్రశంసల జల్లు కురిపించారు. నూటికి కోటికో ఒక్కరు.. సార్.. అది మీరే మీరే మీరే అంటూ గ్రామ రైతులు సివిల్ సప్లై డిటి రఘునందన్ ను అభినందించారు.

**వివరాల్లోకి వెళ్తే...**

ప్రభుత్వం కేటాయించిన లెవీ ధాన్యం నిల్వ లో అక్రమాలకు పాల్పడిన అన్నపూర్ణ రైస్ మిల్లు పై కఠిన చర్య తీసుకున్నట్టు పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు.సోమవారం నాడు ఆయన వావిలాల లో ఉన్న అన్నపూర్ణ రైస్ మిల్లు లో..సమగ్ర తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..ఆగస్టు లో విజిలెన్స్ బృందం తనిఖీ లో మిల్లు లో ఉండాల్సిన ధాన్యం పరిమాణం లో హెచ్చు వ్యత్యాసం ఉన్నట్టు తేలిందని..దరిమిలా సదరు మిల్లు లో మరో మారు ఇటీవల ఫిజికల్ రీ వెరిఫికేషన్ జరిపి నివేదిక సమర్పించాక..ధాన్యం పక్క దారి పట్టిన విషయం విదితమైన దరిమిలా సోమవారం నాడు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పాలకుర్తి తాసిల్దార్ తో కలిసి సంయుక్త పంచనామా నిర్వహించారు.తదనంతరం మిల్లు ను తాసిల్దార్ అధీనం లోకి అప్పజెప్పారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ, పాలకుర్తి వాణి:** ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఫిర్యాదులను స్వీకరించి, పరిశీలించారు. 405 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజావాణిలో జెడ్పీ సీఈవో బలరామ రావు, డీఆర్డీఓ భాస్కర్, సీపీఓ చిన కోట్యా నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

# అక్రమంగా తొలగించిన ఓటర్లను జాబితాలో చేర్చాలి

- **సిఈసి జ్ఞానేష్ కుమార్ ను బాధ్యతలనుంచి తప్పించాలి**
- **సిపిఎం ఆధ్వర్యంలో నిరసన**




**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ఎన్నికల వ్యవస్థను రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ప్రభావితం చేసే ప్రయత్నాలను అడ్డుకోవాలని సిఇసి జ్ఞానేశ్ కుమార్ ను బాధ్యతలనుంచి తప్పించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య డిమాండ్ చేశారు. పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థగా నిష్పక్ష పాతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, కౌడగాని మల్లేష్, పనికిరా భాస్కర్, నాయిని శ్రీను, తాటికాయల జానీ, జక్కుల శోభన్ బాబు, వేల్పుల కొమురయ్య, కాకర్ల పద్మ, తోటరాజు, చిట్యాల సంధ్యారాణి, కోంరమ్మ, బాణాల బాలమ్మ, సోమక్క, పెద్దాపురం, భాష బోయిన కుమార్, ఏ రాజు, బరిగాల పోతన, చెలుకపల్లి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



# సర్కార్ బడికి సౌండ్ సిస్టం అందజేత

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని ఎంపీపీఎస్ తిరుమలగిరి పాఠశాలకు తాళ్ల పెల్లి యాకలక్ష్మి కృష్ణ దంపతులు చేయూతనందించారు. 6000 రూపాయల విలువ గల సౌండ్ సిస్టంను బహుకరించారు. ఆయా సౌండ్ సిస్టంను గ్రామస్తులు, దాత ఉపాధ్యాయులకు అందించారు. బడి బాగుకు మనసున్న మహారాజులు, దాతలు ముందుకు రావడం సంతోషకరమని సర్పంచ్ చెరిపల్లి మమత అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఈర్ల రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె. సత్యనారాయణ, ఉపాధ్యాయుడు ఎ.రాజ్ కుమార్, గ్రామ సెక్రెటరీ హైమావతి, కూటికంటి నరేష్, కౌడగాని సుధాకర్, బక్క రాజు పాల్గొన్నారు. దాతను గ్రామస్తులు సత్కరించారు.



# గ్యాస్ డోర్ డెలివరి ప్రహసనం చేస్తే చర్యలు ఖాయం

- **పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డీటీ మాచన రఘునందన్**

**పాలకుర్తి వాణి, జనగామ :** "గ్యాస్ బండ ఐపోతే గోదాం కు వెళ్లి తెచ్చుకోవాల్సిందే"అనే ఆలోచన వినియోగదారులకు రాకుండా.. డీలార్లు సంతృప్తి కర సేవలు అందించాలని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డి టీ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. ఆయన 'పాలకుర్తి వాణి' తో ఫోన్ లో మాట్లాడుతూ..గ్యాస్ వినియోగారులకు సేవలు సంతృప్తి కరంగా అందటం లేదన్న ఫిర్యాదు ల దరిమిలా గ్యాస్ ఏజన్సీ ల పై తనిఖీలు నిర్వహిస్తునట్టు చెప్పారు.తనిఖీల సందర్భంగా కొందరు వినియోగదారులు తమకు గ్యాస్ బండల డోర్ డెలివరి అంటే ఏంటో తెలియదని,గిడ్డంగి వద్దకు వచ్చి తీసుకుంటామని చెప్పడం వీస్తూ పోయేలా చేసిందన్నారు. గ్యాస్ డోర్ డెలివరి చేయడమే గాక, అధిక ధర వసూలు చేయకుండా డెలివరీ బాయ్స్ ను నియంత్రించడం ఆయా గ్యాస్ ఏజన్సీ డీలర్ ల భాధ్యత అని రఘునందన్ అన్నారు.ఏవో కారణాలు చెప్పి, గ్యాస్ సిలిండర్ల ను సకాలం లో డోర్ డెలివరి చేయకుండా జాప్యం చేసి వినియోగదారులే తమ వద్దకు వచ్చి తీసుకెళ్లే లా పరిస్థితి రావడం సేవా భావానికి విరుద్ధం అన్నారు.గ్యాస్ ఏజన్సీ ల నిర్వహణ సేవా దృక్పథం తో నే ముడి పడి ఉంటుందని రఘునందన్ వివరించారు. ఐతే కొందరు డీలర్లు గ్యాస్ డోర్ డెలివరి ని తమ ఇష్టా రాజ్యంగా మలచుకుని వినియోగదారులను తమ వద్దకే వచ్చి రీ ఫిల్ ను తీసుకెళ్ళేలా చేయడం నిబంధనలకు విరుద్ధం అని అన్నారు.

# పత్తి మిల్లులో సిసిఐ ఏకకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

- **రైతు సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కు మెమోరాండం**




**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జిల్లాలోని అన్ని పత్తి మిల్లులలో సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏకకాలంలో ఏర్పాటు చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ సరస్వతి కి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వము సిసిఐ ద్వారా పత్తి మిల్లులలో ఏకకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతు సంఘం మండల కార్యదర్శి బెల్లి సంపత్ డిమాండ్ చేశారు. పాలకుర్తి తాసిల్దార్ ఎస్. సరస్వతి కి వినతిపత్రం అందజేసిన అనంతరం సంపత్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎలినో ప్రభావంతో ప్రతి పంట పూర్తిగా దిగుబడి తగ్గి రైతులు నష్టపోయారు అన్నారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎదునూరి మదార్, పనికిర భాస్కర్, నాయిని శ్రీను, జక్కుల శోభన్ బాబు, భాష బోయిన కుమార్, వేల్పుల కొమురయ్య, కాకర్ల పద్మ, చిట్యాల సంధ్యారాణి, కొమరమ్మ, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతృత్వ హస్తం

**పాలకుర్తి పాలకుర్తి వాణి :** MPPS దర్దేపల్లికి రూ.15,000 విలువైన HP ప్రింటర్ ను ఓ దాత బహుకరించారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సౌకర్యాలు, విద్యా ప్రమాణాల పెంపుదలకు సమాజంలోని ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరమని నిరూపిస్తూ దర్దేపల్లి కి చెందిన ఇమ్మడి అశోక్ , LFL HM, MPPS టెంపుల్ కాలనీ (పాలకుర్తి) వారు ముందుకు వచ్చారు. HP ప్రింటర్‌ను బహుకరించారు. పాఠశాల విద్యా, పరిపాలనా అవసరాలకు ఉపయోగపడే ఈ ప్రింటర్‌ను అందించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు దేవగిరి సూర్యప్రకాష్, ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు B. ఉప్పలయ్య, పోగు వెంకటనర్సయ్య, K. వనజ రాణి LFL HM, K. శ్రీనివాస్, రజిత, ఉమారాణి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన రైతుల రూ.1,700 కోట్ల సబ్సిడీ పెండింగ్

- **బ్యాంకర్ల వేధింపులు ఆపాలి: మాజీ ఎంపీ సీతారాం నాయక్**



**హనుమకొండ, పాలకుర్తి వాణి :** గిరిజన రైతుల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోందని బీజేపీ నేత, మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్ ఆరోపించారు. గిరిజన రైతులకు సంబంధించిన దాదాపు రూ.1,700 కోట్ల సబ్సిడీ పెండింగ్‌లో ఉందని తెలిపారు. పంట రుణాలు, మార్ట్‌గేజ్ రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతున్న రైతులను బ్యాంకర్లు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గిరిజనుల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం కల్పించిన హక్కులను బ్యాంకు అధికారులు కాలరాస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో రుణాల కోసం వచ్చే గిరిజన రైతులకు వేధింపులు ఎదురవుతున్నాయని తెలిపారు. తొర్రూరు వెలికట్టకు చెందిన జాటోత్ పూల్‌సింగ్ మార్ట్‌గేజ్ రుణం కోసం వెళ్లగా బ్యాంకర్లు ఇబ్బందులకు గురిచేశారని పేర్కొన్నారు.ఇది ఒక్క రైతు సమస్య కాదని, జిల్లా వ్యాప్తంగా వందలాది మంది గిరిజన రైతులు ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల్లో గిరిజనులపై ప్రేమ చూపుతూ.. చేతల్లో మాత్రం అన్యాయం చేస్తోందని విమర్శించారు. ఇకనైనా బ్యాంకర్లు గిరిజన రైతులకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు. గిరిజనుల హక్కుల పరిరక్షణకు బీజేపీ అండగా ఉంటుందని, న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని సీతారాం నాయక్ స్పష్టం చేశారు.

# కొత్త అకౌంట్స్ తో యూనియన్ బ్యాంక్

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరు గ్రామం పంచాయతీ లో ప్రజలకి యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ వారు నూతన అకౌంట్స్ ప్రారంభిచారు. కార్యక్రమం లో బ్రాంచ్ మేనేజర్ నవ్య శ్రీ, , మార్కెటింగ్ ఆఫీసర్ నవీన్, గ్రామ సర్పంచ్ మాచెర్ల స్వరూప పుల్లయ్య, ఉపసర్పంచ్ కళ్యాణ్,వార్డు సభ్యులు ప్రేమ్ కుమార్, అప్రైజర్, విష్ణు, గందె సోమయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు నూతనంగా తీసుకున్న అకౌంట్స్ తో యూనియన్ బ్యాంకు సేవలను సద్వినియోగం వేసుకోవాలని కోరారు.




Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341